మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

## పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 01 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా అదనపు కలెక్టర్‌తో కలిసి పనులను పర్యవేక్షించారు. పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో ఏర్పాటు చేస్తున్న పార్కు పనులను త్వరగా పార్కు పనులను ప్రారంభించాలన్నారు. అలాగే పగిడిమారి సమీపాన గల డంపింగ్ యార్డును పరిశీలించారు. పట్టణంలో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలించి



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కలెక్టర్



రీసైకిలింగ్ పద్ధతిని పరిశీలిస్తున్న కలెక్టర్

తడి,పొడి చెత్తను వేరుచేసే విధానాన్ని వేరుచేసిన అనంతర వ్యర్థాలతో ప్లాస్టిక్ రిసైకిల్ ప్లాస్టిక్ ద్వారా డోర్‌మైట్, రబ్బర్ టైల్స్, నాన్ రిసైకిల్ ద్వారా ఆయిల్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం రెండు కోట్ల అయిదు లక్షలతో నిర్మిస్తున్న ఈద్గా ప్రహరీగోడ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, ఈఈ విజయ్‌భాస్కర్, మున్సిపల్ కమిషనర్ సునిత, ఏఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను అకస్మికంగా తనిఖీ చేసిన డీఈఓ

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ గోవిందరాజులు ఆదేశించారు. బుధవారం బిజనపల్లి మండలంలోని మంగనూర్, లట్టుపల్లి, గంగారం, షాహిన్‌పల్లి, బిజనపల్లి సంతబజార్, హరిజనవాడలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను డీఈఓ గోవిందరాజులు అకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు కొనసాగుతున్న తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి ప్రతి విద్యార్థి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న డీఈఓ

విద్య సామర్థ్యాలను 100 శాతం సాధించినట్లు ఏప్రిల్ 23 నాటికి ఉపాధ్యాయులు డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి వెనుకబడిన విద్యార్థులకు ప్రతి రోజు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా ప్రమాణాలు మెరుగు పర్చాలని ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థుల సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన కార్యక్రమం అమలు తీరును ప్రధానోపాధ్యాయులతో అడిగి తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల్లో కొనసాగుతున్న మన ఊరు - మన బడి పనులను పరిశీలించి పనులు వేగవంతమయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు.

## ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,మార్చి 01 ప్రభాతవార్త:** ఈనెల 13న జరిగే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలకు సంబందించిన ఎన్నికల సిబ్బందికి శిక్షణను ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఐడీఓసీ మందిరంలో బుధవారం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించిన మాస్టర్ ట్రైనర్లు ప్రిసిడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలో ఏడు పోలింగ్ కేంద్రాలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో 1335 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, మధుకర్, రవీంద్రబాబు, రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## దేవరకద్ర ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

**విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల ప్రక్రియపై ఆరా ధరణి దరఖాస్తులపై వాకబు**

**దేవరకద్ర,మార్చి 01 ప్రభాతవార్త :** దేవరకద్ర ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయాలను బుధవారం జిల్లా కలెక్టర్ రవినాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత కలెక్టర్ మొదటిసారిగా దేవరకద్రకు వచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల వివరాలను ఎంపిడిఓ శ్రీనివాస్, తహసిల్దార్ జ్యోతిలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల ప్రత్యేక అధికారి సమన్వయంతో విద్యార్థుల స్కాలర్‌షిప్‌ల ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని అధికారులు కలెక్టర్‌కు



ఎంపిడిఓ కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్



దేవరకద్రలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

వివరించారు. 470 మంది విద్యార్థులకు గాను 192 బ్యాంక్ అకౌంట్లు ఓపెన్ చేయడం జరిగిందన్నారు. అలాగే 108 ఆన్‌లైన్‌లో అవుతున్నాయని అధికారులు కలెక్టర్‌కు వివరణ ఇచ్చారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయాన్ని కూడా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం కింద ఎంతమంది కూలీలు పని చేస్తున్నారని ఎంపిడిఓను కలెక్టర్ అడిగారు. మండలంలో కూలీల శాతం 38గా ఉందని కలెక్టర్‌కు ఎంపిడిఓ వివరించారు. దీంతో ఇంకా కూలీల శాతం పెంచాలని కలెక్టర్ సూచించారు. పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృత వనాలలో నాటిన మొక్కలకు సరైన సమయంలో నీరు పోయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## లయన్స్‌క్లబ్ సేవలు ప్రశంసనీయం...

**వెల్దండ, మార్చి 01 ప్రభాతవార్త:** ఇంటర్నేషనల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ కె.మనోహర్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు రీజియన్ చైర్మన్ బావండ్ల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఎస్పీ కె.మనోహర్, అదనపు కలెక్టర్ ఎస్.మోతిలాల్‌నాయక్‌లు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక సేవలో ఎంతో సంతృప్తి ఉందని, లయన్స్‌క్లబ్ సేవలను మరింత విస్తృత పరిచి ప్రజలకు సేవలందించారు. రీజియన్ పరిధిలో 11 క్లబ్ సేవల ప్రగతి నివేధికను వినిపించి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించి జ్ఞాపికలను అందించి సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు జూలూరి రమేష్‌బాబు, విజయ్‌కుమార్, మనోజ్‌కుమార్, చెన్నకిషన్‌రెడ్డి, జూలూరి రఘు, హరినారాయణ, బచ్చు రామకృష్ణ, కలిమిచెర్ల రమేష్, కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ యెన్నం హరికాంత్‌రెడ్డి, వెంకటస్వామి, వెంకట్‌రెడ్డి, శ్రీధర్, పీఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ కె.మనోహర్

## దేవరకద్రలో కలెక్టర్‌ను సన్మానించిన యంపీపీ

**దేవరకద్ర,మార్చి 01 ప్రభాతవార్త:** దేవరకద్రలో బుధవారం జిల్లా నూతన కలెక్టర్ జి.రవిని యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ సన్మానించారు. దేవరకద్రకు మొట్టమొదటిసారి వచ్చిన కలెక్టర్‌ను స్థానిక యంపీడీఓ కార్యాలయంలో కలసి ఆమె పుష్పగుచ్ఛం అందజేసి ఈ సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్, యంపీడీఓ శ్రీనివాస్, సూపరిటెండెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శ్రీకాంత్‌యాదవ్

## 70 కోట్ల మహిళల ఊసురుపోసుకుంటున్న...

# మోడీ పాలనకు సమయం ఆసన్నమైంది...

**- వంట గ్యాస్‌పై రూ.50, వాణిజ్యసిలిండర్‌పై రూ.350లు పెంచడం దుర్మార్గమైన చర్య**

**- రానున్న రోజుల్లో కేసీఆర్ నాయకత్వాన్ని కోరుతున్న దేశ ప్రజానీకం**

**కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్**



ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**కల్వకుర్తి, మార్చి 01 ప్రభాతవార్త:** నరేంద్రమోడీ ప్రధానిగా పదవి బాధ్యతలు చేపట్టక ముందు అనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో వంట గ్యాస్ సిలిండర్ ధర కేవలం రూ.450లు ఉండేదని, నేడు రూ.1155లకు వంట గ్యాస్ సిలిండర్ల ధరలు పెంచి మధ్య తరగతి మహిళలపై మోయలేని భారం పెట్టాడని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్లను నిరసిస్తూ బుధవారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ నరేంద్రమోడీ మొదటి సారి ప్రధాని బాధ్యతలు చేపట్టిన తర్వాత తల్లి ఆశీర్వాదం తీసుకోవడం కోసం వెళ్లి సిలిండర్ ధరలు పెంచడం జరగదని తల్లికి మాటిచ్చి కూడా ఎనిమిదేళ్ల పాలనలో రూ.750లు వంట గ్యాస్‌పై ధరలు పెంచి ప్రస్తుతం సామాన్య మధ్య తరగతి ప్రజలపై ఆర్థిక భారం మోపి వారి ఊసురును పోసుకుంటున్న ఘనత నరేంద్రమోడీకి దక్కిందన్నారు. తల్లికి ఇచ్చిన మాటను విస్మరించిన నరేంద్రమోడీ 70కోట్ల మహిళలను అవమానపరిచినట్లేనని ఆయన దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వంపై మహిళలంతా ఏకమై ముక్తకంఠంతో బీజేపీ ప్రభుత్వాన్ని, మోడీ నిర్ణయాలను వ్యతిరేకిద్దామని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ రాక్షస పాలన నుంచి దేశానికి విముక్తి కలిగించేందుకు సీఎం కేసీఆర్ కంకణ బద్ధుడుగా ముందుకు సాగుతున్నారని, దేశ ప్రజానీకం కేసీఆర్ పాలన కోరుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

# అధికార పార్టీ ఏజెంట్లుగా విద్యాశాఖ అధికారులు..

**విద్యార్థుల సమస్యలపై మాట్లాడితే బిఎస్పీ నాయకులపై అక్రమ కేసులా?**

**అధికార పార్టీ నాయకులు వసతి గృహాల్లో చొరబడితే ఎందుకు కేసులు పెట్టరు?**

**కులాల వారిగా కెజిబివిలలోకి అనుమతిస్తున్న (జిసిడిఓ)**

**విద్యా వ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి**

**విద్యాశాఖ అధికారులపై మానవ హక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం**

**బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి బొదిగెలి శ్రీనివాస్**

**నారాయణపేట ప్రతినిధి,మార్చి 01 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా విద్యాశాఖ అధికారులు అధికార పార్టీ ఏజెంట్లుగా పని చేస్తున్నారని బహుజన సమాజన పార్టీ నారాయణపేట నియోజకవర్గ ఇంఛార్జి బొడిగెలి శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసి విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యా వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారని, ప్రభుత్వ పాఠశాలల్లో కనీసం విద్యార్థులకు సరిపడా టీచర్లు కూడా లేరని ఆరోపించారు. పేద బిడ్డలు చదువుకునే బడుల్లో కనీసం నాణ్యమైన భోజనం పెట్టడం లేదంటే ఇంతకంటే దుర్మార్గం ఇంకేముంటుందని ఆక్షేపించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బడుల్లో నీళ్లచారు, పురుగుల అన్నం, బోరు నీళ్ల తాగిస్తున్నారని, ఇదే విషయాన్ని ధన్వాడ కెజిబివి బాలికల వసతి గృహంలో ప్రశ్నిస్తే బీఎస్పీ నాయకులపై జిల్లా జిసిడిఓ పోలీసు కేసులు పెట్టడమేంటన్నారు. పోలీస్ కేసులపై ఉన్న ధ్యాస ప్రభుత్వ బడులపై, విద్యార్థుల మౌలిక సదుపాయలపై జిల్లా విద్యాశాఖ అధికారులకు ఎందుకు లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ వేతనం పొందుతూ విద్యా వ్యవస్థ పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, జిల్లా ఇంఛార్జి వెంకటేష్ ముదిరాజ్, పేట అసెంబ్లీ అధ్యక్షుడు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి బొదిగెలి శ్రీనివాస్

## జిల్లా రవాణా శాఖ సొంత భవన నిర్మాణానికి త్వరలో నిధులు మంజూరు..

**రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి ప్రతినిధి,మార్చి 01 ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొత్త అగ్రికల్చర్ ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నిమిత్తం స్వయంగా వనపర్తి జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి వెళ్లారు. మంత్రి తన వాహన రిజిస్ట్రేషన్ చేయించుకొని అలాగే కార్యాలయం యొక్క లావాదే వీల వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యాలయం యొక్క స్వంత భవనం గురించి మంత్రి చర్చించారు. త్వరలో స్వంత భవనం నిర్మాణం కొరకు కావాల్సిన డబ్బులు కూడా మంజూరు అవుతుందని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ అధికారి సి.రామేశ్వర్ రెడ్డి, ఎంవిఐ అవినాష్ నాయక్, ఎ.ఎం.వి.ఐసతీష్, ఏఓ సాటేర భాను, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మంత్రి నిరంజన్ రెడ్డి కి పూల మొక్కతో స్వాగతం పలుకుతున్న రవాణాశాఖ అధికారులు

# బుర్రవాగులో భూవివాదం..

**మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి పొలంలో కంపౌండ్ కూల్చివేత..**

**కోర్టులో కేసు కొనసాగుతుండడగానే కంపౌండ్ వాల్ నిర్మాణం.?**

**నలుగురు అనుమానితులపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..**

**అందులో ఒకరు ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరొకరు రిటైర్డ్ ఉద్యోగి..**

పెద్దమందడి,మార్చి 01 ప్రభాతవార్త: మండల పరిధిలోని బుర్రవాగు దగ్గర భూవివాదం రోజుకో మలుపు తిరుగుతుంది. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే బీజేపీ నేత రావుల రవీంద్రనాథ్ రెడ్డి ఇటీవల కొనుగోలు చేసిన ఈ భూమిలో ఫిబ్రవరి 26వ తేదీ రాత్రి కంపౌండ్ వాల్ కూల్చడం పై వివాదం వెలుగుచూసింది. సర్వే నెంబర్ 280, 281/2 లో 4ఎకరాల భూమిని అజ్జకొల్లు గ్రామానికి చెందిన భూమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి వారి నలుగురు అన్నదమ్ములకు చెందిన భూమిని 2021లో రావుల రవీంద్ర నాథ్ రెడ్డి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. నలుగురు అన్నదమ్ములకు ఈ భూమిలో భాగ పరిష్కారాలకు సంబదించిన భూవివాదం పై కోర్టులో కేసు కూడా కొనసాగుతుంది. కోర్టులో కేసు ఉండగానే 4ఎకరాలు చుట్టూ కంపౌండ్ వాల్ నిర్మిస్తుండడం పై గతంలో పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో వివాదానికి సంబందించిన ఘర్షణ కేసు ఫిర్యాదులు కూడా ఉన్నాయి. ఇది ఇలా ఉండగా ఇటీవల రావుల రవీంద్రనాథ్ రెడ్డి పేరుతో త్రిబుల్ ఆర్ డెవలపర్స్ పేరుతో బ్యానర్లు కూడా వెలిసాయి. ఇండ్ల నిర్మానం చేసి విక్రయిస్తున్నట్లుగా ఫ్లెక్సీలు కూడా ఏర్పాటు చేశారు. ఇదీ ఇలా ఉండగానే గత నెల 26వ తేదీన రాత్రి పూట కంపౌండ్ వాల్ ను కూల్చివేసిన సంఘటనకు సంబందించి మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్‌రెడినడ ఆ మరుసటి రోజు పెద్దమందడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అమ్మపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి ఆర్‌డబ్ల్యూఎస్ ఈఎన్‌సీ భూమిరెడ్డి జగదీశ్వర్ రెడ్డి పాలెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు పల్లె శ్రీనివాస్ రెడ్డి అమ్మపల్లి గ్రామానికి చెందిన వి.శ్రీనివాస్ రెడ్డి, కనిమెట్ట గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డి లను అనుమానిస్తూ వారి పేర్లమీద పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారికి ఆనుకోని ఉన్న ఈ భూమి విలువ పెద్దమొత్తంలో ఉండడంతో పాటు బుర్రవాగు ప్రదాన రహదారిపై వివాదం చెలరేగడంతో మండలంలో పెద్దఎత్తున చర్చ జరుగుతుంది.




కూల్చి వేసిన కంపౌండ్ వాల్




రావుల రవీంద్ర నాథ్ రెడ్డి పేరుతో వెలసిన త్రిబులార్ డెవలపర్స్ ఫ్లెక్సీ

## ఘనంగా వనపర్తి మొదటి బొడ్రాయి పండుగ బోనం మోసిన మంత్రి సతీమణి..

**వనపర్తి టౌన్,మార్చి 01 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని మొట్ట మొదటి బొడ్రాయిని కమాన్ చౌరస్తా రాయగడ్డ లో గత మూడు రోజులుగా జరుగుతున్న బొడ్రాయి పండుగ ఉత్సవాలు బుధవారం చివరి రోజు ఘనంగా బొడ్రాయి లను ప్రతిష్టం చేశారు. మొదటి బొడ్రాయిని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుండి మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, బీఆర్ఎస్ శ్రేణులు బొడ్రాయికి బోనం సమర్పించారు. మూడు రోజులుగా జరిగిన బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమానికి జ్యోసీ గోపాల్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవ్యేత్తంగా పూజలు నిర్వహించారు. నిర్వాహకులు కాగితాల లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ ల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, బీచుపల్లి యాదవ్, శంకర్ ప్రసాద్, రంగం వెంకటస్వామి, తైలం శ్రీను తో పాటు ఆవుల రమేష్, కాగితాల గిరి, కౌన్సిలర్లు భువనేశ్వరి అంగుళామాలేక్య, శైలజ, సాయిలీల, ప్రమీల, కవిత, ఈశ్వరమ్మ, ప్రకాష్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయిని దర్శించుకుంటున్న మంత్రి నిరంజన్ రెడ్డి

# జిల్లాలో బెల్లం పేరుతో మాఫియాగా ఏర్పడి బెల్లం విక్రయాలు..

**అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్‌యాదవ్..**

**వనపర్తి టౌన్,మార్చి 01 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో మంత్రి పేరు చెప్పుకొని బెల్లం అమ్మకాలు నిర్వహించి ఎక్కువ రేట్లకు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అచలపక్ష ఐక్యవేదిక నాయకులు బెల్లం గది ముందు ధర్నా చేశారు. బెల్లం ఎక్కువ రేట్లకు అమ్మి లక్షల్లో లాభాలు గడిస్తున్న దళారులపై చర్యలు తీసుకోవాలని అచలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అచలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ వనపర్తిలో బెల్లం పేరుతో మాఫియాను అరికట్టాలని, వర్తక సంఘం పేరుతో బెల్లం అమ్మకాలను అరికట్టాలని కోరారు. ప్రజలకు బెల్లం రూ.50 అమ్మాలని, ప్రజలను మోసం చేస్తున్న వారిని అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బెల్లం పేరుతో కమీషన్లు తింటున్న ప్రజా ప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, మంత్రి నిరంజన్ రెడ్డి లను వారు కోరారు. జిల్లాలో బెల్లం పేరుతో మాఫియాగా ఏర్పడి బెల్లం విక్రయాలు సాధారణ కిరణాలకు చెందకుండా తమతో ఉంచుకోని కొందరు ప్రజాప్రతినిధులకు కమీషన్లు ఇస్తూ అధికారులకు లంచాలు ఇస్తూ రూ.40 బెల్లాన్ని సాధారణ రోజుల్లో రూ.80, పండుగల సందర్భంగా వంద నుండి రూ.120రూపాయలకు అమ్ముతూ ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. బెల్లం దళారీలపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని పక్క జిల్లాలో రూ.442, రూ.45 లకు బెల్లం అమునమతున్నారని అన్నారు. వనపర్తిలో నేటి నుండి ఉగాది పండుగ వరకు బెల్లం రూ.50 ప్రతి కిరాణాల్లో అమ్మడానికి ఎక్సైజ్‌శాఖ, సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వనపర్తి పట్టణంలో అక్రమంగా విక్రయించే బెల్లాన్ని ప్రజలు ఉచితంగా తీసుకెళ్తారని, వారు తమ చేతుల్లోకి తీసుకోకముందే దళారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. లారీలలో తెచ్చిన బెల్లం సంచులను వనపర్తి వర్తక సంఘం ఆఫీసులో పెట్టి 30కూజీల బ్యాగు రూ.1600 చిన్న షాపుల వారికి అమ్ముతున్నారరని, వారు కిలో బెల్లాన్ని 80రూ.విక్రయిస్తున్నారని తెలిపారు. పండగ పూట నూరు నుండి రూ.120 లకు అమ్ముతున్నారని తెలిపారు. అనంతరం -మిగతా3లో..



బెల్లం దంపు ముందు ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

వార్త

విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకరులు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

నారాయణపేట జిల్లా :

నారాయణపేట టౌన్,రూరల్, క్రైం,ధన్వాడ, మరికల్, మక్తల్‌మండలం,రూరల్,

మాగనూరు,ఊట్కూరు,కృష్ణ, నర్వ,కోస్గి, రూరల్ టౌన్, దామరగిద్ద, మద్దూర్, కొత్తపల్లి

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

ఇంటర్వ్యూ తేదిః

తేదిః 6.03.2022 (సోమవారం) ఉదయం 11 గం.కు

నారాయణపేట ఆఫీస్‌లో

ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్ : 9912570490,8247274501

## వేసవి కాలంలో జీవాల పోషణలో జాగ్రత్తలు తీసుకోవాలి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 1 ప్రభాతవార్త:** సామూహిక నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ జి.వి.రమేష్ బిజినపల్లి మండల కేంద్రంలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాబోవు వేసవి కాలంలో గొర్రెల కాపరులు తమ జీవాలు వడదెబ్బ భారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ప్రతి రోజు తమ జీవిలను ఉదయాన్నే మేపులకు తీసుకొని వెళ్లి ఎండ తీవ్రత పెరగక ముందే సుమారు మధ్యాహ్నం 12 గంటల లోపు దగ్గరలోని చెట్టు నీడకు గాని, చల్లని నీడనిచ్చే ప్రదేశాలకు తీసుకొని వెళ్లి వడదెబ్బ భారిన పడకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్. జీవిత, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ క్లబ్‌గా కల్వకుర్తి..

**కల్వకుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:** సామాజిక సేవలో కల్వకుర్తి లయన్స్‌క్లబ్ విభిన్న రీతిలో సేవలు అందించడంతో పాటు లయన్స్ ఇంటర్నేషనల్ కార్యక్రమాలు నిర్వహిస్తూ క్లబ్ ఏర్పాటు చేసిన అతి తక్కువ కాలంలో ఎక్కువ సేవలు అందించడం అభినందనీయమని రీజియన్ చైర్మన్ వెంకటేష్ కొనియాడారు. కల్వకుర్తి ప్రాంతంలో సేవలను మరింత విస్తృత పరుస్తామని క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ అన్నారు. రీజియన్ సమావేశంలో సూపర్ బెస్ట్ అవార్డు అందుకున్నాం. డిస్టిక్‌లోను అగ్రస్థానంలో నిలుస్తామని రమేష్ అన్నారు. క్లబ్ సభ్యుల సహయ సహకారాలతో మరిన్ని సామాజిక సేవలు కొనసాగిస్తామని రమేష్ అన్నారు. ఉత్తమ క్లబ్‌తో పాటు ఉత్తమ అధ్యక్షులు, ఉత్తమ కార్యదర్శి, ఉత్తమ కోశాధికారి, మీల్స్ ఆన్ వీల్స్ అవార్డులతో కల్వకుర్తి క్లబ్ రీజియన్‌లో సత్తా చాటింది.



## వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో...

**యూనియన్లకు అతీతంగా ఎమ్మెల్యే వినతిపత్రం అందించిన జర్నలిస్టులు**



**గద్వాల ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలో పనిచేస్తున్నటువంటి వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటా యించాలని జర్నలిస్టుల ఆధ్వర్యంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డికి వినతిప త్రం సమర్పించారు. ఇతర ప్రాంతాలలో ఏ విధంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేదా డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తున్నారో అదేవి ధంగా మన ప్రాంతంలో పనిచేసే జర్నలి స్టులకు కూడా త్వరలో ప్రభుత్వ స్థలం కేటా యించి వర్కింగ్‌లో ఉన్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల ప్రధానం

**కల్వకుర్తి, మార్చి 01 ప్రభాతవార్త:** క్లాస్‌మెట్ క్లబ్ కల్వకుర్తి డివిజన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల కల్వకుర్తిలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వైజ్ఞానిక మేళా మరియు రంగోలి నిర్వహించి వాటిల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. బహుమతులను సూర్య శ్రీదేవి సమకూర్చారు. గెలుపొందిన విద్యార్థులకు క్లబ్ డివిజన్ అధ్యక్షులు రాఘవేందర్ చేతుల మీదుగా బహుమతులను అందించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శోభన్‌బాబు, ఆర్థిక కార్యదర్శి రాజేందర్, క్లబ్ సభ్యులు చిగుళ్లపల్లి శ్రీధర్, కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఇసుక రవాణాను అడ్డుకున్న రైతులు

**మూసపేట, మార్చి 01 ప్రభాతవార్త :** మూసపేట మండల పరిధిలోని పోల్కంపల్లి శివారు పెద్దవాగు నుండి పాలమూరు శాండ్ పేరుతో అనుమతులు తీసుకుని ఇసుకను తరలిస్తున్నారు. పాలమూరు శాండ్‌కు ఉదయం 8 గం.లకు ప్రభుత్వ అనుమతి ఉండడంతో అవేవీ పట్టించుకోకుండా ట్రాక్టర్ యజమానులు తెల్లవారుజామున 5 గం.లకు వాగులోకి ట్రాక్టర్ తీసుకెళ్లి ఇసుకను నింపి వాగు బయటికి వస్తుండడంతో విషయం తెలుసుకున్న సమీప భూయజమానులు తెల్లవారుజామున తమ పొలం నుండి ట్రాక్టర్లు వెళ్లడంతో బావి దగ్గర ఉన్న తమ పశువులు పాలు ఇవ్వడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎస్ఆర్ఎను వివరణ కోరగా ఉదయం 8 గం.లకు సైట్ ఓపెన్ అవుతుందని సైట్ ఓపెన్ అయిన తర్వాతనే ట్రాక్టర్లు వాగు లోపలికి వెళ్లాలని యజమానులను హెచ్చరించారు. అంతకన్నా ముందు వెళితే అనుమతులు రద్దు చేస్తామని తెలిపారు.



## సైనిక్ స్కూల్‌కు ఎన్నికైన అక్షర హైస్కూల్ విద్యార్థులు

**నారాయణపేట ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** సైనిక్ స్కూల్లో 2023,24 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతిలో ప్రవేశ అర్హత పరీక్షలో అక్షర ఉన్నత పాఠశాల నుండి టి. కౌశిక్‌రెడ్డి, ఎన్. సాత్విక్‌లు ఎన్నికయ్యారు. కౌశిక్‌రెడ్డి జనరల్ కేటగిరిలో 300ల మార్కులకు గాను 269 మార్కులు సాధించి తెలంగాణలో ఐదవ ర్యాంకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 23వ ర్యాంకును ఆల్ ఇండియా స్థాయిలో 541, గణితంలో 150 మార్కులకుగాను 147 మార్కులతో ఆల్ ఇండియా ప్రథమస్థానంలో నిలిచాడు. ఎన్. సాత్విక్ ఓబిసి కేటగిరిలో 300ల మార్కులకు గాను 256 మార్కులు సాధించి తెలంగాణ ప్రాంతీయ స్థాయిలో 35వ ర్యాంకు ఉమ్మడి రాష్ట్రంలో 102వ ర్యాంకు ఆల్ ఇండియా స్థాయిలో 1954వ ర్యాంకుతో విజయాన్ని సాధించారు. ఈ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులను ఘనంగా సన్మానించారు. మ్యాథ్స్ ఉపాధ్యాయురాలు రమ్యను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాఘవేంద్రరెడ్డి, ఎంపిటిసి బలరాంరెడ్డి, మక్తల్ బిజెపి కన్వీనర్ కర్నిస్వామి, వైస్ ప్రిన్సిపల్ రమేష్, పీఈటి జగదీష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు..

**రూ.6228 ధర పలికిన కింటాల్ ఆముదాలు**

**దేవరకద్ర, మార్చి 01 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు బుధవారం 31 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయా నికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.6228 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.6202 దర పలికింది. అలాగే 433 కింటాళ్ళ ఉల్లినిరైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ ఉల్లికి అత్యధికంగా రూ.1150 ధర పలికింది. అలాగే అతితక్కువగా రూ.630 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

# టీచర్స్, ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి**

**జి.వెంకట్రాంరెడ్డికి, యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు**

**మక్తల్, మార్చి 01 ప్రభాతవార్త :** తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటి మూడు రోజుల సమ్మె పిలుపులో భాగంగా మొదటిరోజు మక్తల్ ప్రాజెక్టు కేంద్రంలో ర్యాలీ, ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు తగ్గించి ఐసిడిఎస్‌ను నిర్వీర్యం చేస్తున్నాయని ఈ పథకానికి నిధులు పెంచి మరింత సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉండగా తగ్గించడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్‌లను తెచ్చి స్కీం వర్కర్లకు, కార్మిక వర్గానికి తీరని నష్టం కలిగించే చర్యలకు పూనుకున్నదన్నారు. ఐసిడిఎస్‌లో పని చేస్తున్న టీచర్లు, ఆయాలతో వెట్టి చాకిరి చేయిస్తున్నదన్నారు. తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ. 26 వేలు అమలు చేయాలని, గ్రాట్యుటీ, ఇఎస్ఐ,పిఎఫ్ అమలు చేయాలని, పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా పి. ఆంజనేయులు సిఐటియు జిల్లా కో కన్వీనర్ మాట్లాడుతూ అంగన్‌వాడిలు ఐక్యంగా పోరాడి సమస్యలను పరిష్కరించుకోవాలని, సంఘీభావం ప్రకటించారు. సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవింద్‌రాజ్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు పెరిగిన పనిభారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి మంజుల, సెక్టార్ నాయకురాళ్లు విజయలక్ష్మి, ఎన్.భాగ్యలక్ష్మి, కె. చంద్రకళ, సురేఖ, యశోద, మణెమ్మ, రామేశ్వరి, జయమ్మ, విజయలక్ష్మి, ప్రసన్న, కృష్ణవేణి, గంగమ్మ, రాగసుధ, గిరిజ, సుకన్య, సునంద, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్లు



వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

## కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి..

**-సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**

**కల్వకుర్తి, మార్చి 01 ప్రభాతవార్త:** ఐసీడీఎస్ రక్షణ, అంగన్‌వాడీ ఉద్యో గుల హక్కుల సాధన కోసం మార్చి 1,2,3 తేదీల్లో నిర్వహిస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కల్వకుర్తిలో మొదటి రోజు ఐసీడీ ఎస్ కార్యాలయం ముందు టెంట్ వేసుకొని సాయంత్రం 4 గంటల వరకు ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలు ఎ.జయమ్మ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ధర్నా సమావేశానికి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నించడం లేదని, నూతన జాతీయ విద్య విధానం ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసి పేద ప్రజలతో పాటు అంగన్‌వాడీ ఉద్యోగుల ఉపాధికి నష్టం కలిగించే చర్యలు కేంద్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా రూ.26వేలు కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు శివరాములు, బాల్‌రెడ్డి, ఎపీ మల్లయ్య, బాలస్వామి, బి.జగన్‌లు సమ్మెకు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జయమ్మ, జానకమ్మ, శోభావతి, అనసూయ, పుష్పలీల, పద్మ, మాధవి, పుష్పలత తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

## ప్లాస్టిక్ కవర్లపై జములమ్మ దేవస్థానంలో సమావేశం..

**గద్వాల ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జములమ్మ దేవస్థానం దగ్గర ఉన్న ఫంక్షన్ హాల్ యాజమాన్యంతో ప్లాస్టిక్ కవర్లపై ముఖ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి మంగళవారం రోజునా జరిగే జములమ్మ అవ్వను చేయడానికి ఇతర ప్రాంతాల నుండి ఎక్కడినుంచో వచ్చి జములమ్మ అవ్వను చేసి తమ మొక్కులను చెల్లించుకుని వెళ్తుంటారు. వారు ఏర్పాటు చేసుకున్న టెంట్ల దగ్గర ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ కవర్లను తదితర వస్తువులు అలాగే వదిలేసి వెళుతుంటారు. ఈగలు,దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశముందని తెలిపారు. ప్లాస్టిక్ కవర్లను గేదెలు, ఆవులు, మేకలు వంటి జంతువులు తినడంతో వాటి ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్లాస్టిక్ తగలపెట్టినప్పుడు వెలువడే విషకాలుష్యంతో ప్రజలు ఆరోగ్యం దెబ్బతినే అవకాశముందని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలను అక్కడే వదిలేస్తున్నందున ఫంక్షన్ హాల్ యజమానులకు నోటీసు ఇవ్వడం జరిగింది. ఫంక్షన్ హాల్ యజమానులకు ఈ సమావేశంలో భాగంగా ఇప్పటినుండి ఫంక్షన్ హాల్ పరిసర ప్రాంతంలో వారే స్వయంగా పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని తెలపడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె. నర్సింహ, సానిటరీ ఇన్స్‌పెక్టర్ మన్సూర్, రంగన్న,జవాన్లు ఫంక్షన్ హాల్ యజమానులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొని మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

## పలు వివాహ వేడుకలు, శుభకార్యాలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే



వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి, మార్చి 01 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గంలోని కెటిదొడ్డి, గట్టు, మండలాల్లో పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే కెటిదొడ్డి మండల పరిధిలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర పాగుంట స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ ప్రాంగణంలో మల్దకల్ మండల పాల్వాయి గ్రామ ఎంపిటిసి యశోద జీవన్‌రెడ్డి పుత్రిక నామకరణ మహోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్, ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ గీత, ధరూర్ మండల వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, కౌన్సిలర్ గీత, ధరూర్ మండలపార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, మల్దకల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, వివిధ గ్రామాల సర్పంచ్‌లు,సెర్డిక్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గద్వాల తిమ్మప్ప, మధునాయకి, కురుమన్న, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన దేవాలయాన్ని సందర్శించిన పురావస్తుశాఖ అధికారులు

**-బస్వాయపల్లిలో క్రీస్తు పూర్వం 18 వందల ఏళ్ళనాటి వేణుగోపాలస్వామి దేవస్థానం**

**దేవరకద్ర, మార్చి 01 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం బస్వాయపల్లిలో బుధవారం పురాతన దేవాలయాన్ని పురావస్తు అధికారులు సందర్శించారు. గ్రామ శివారులో దాదాపు క్రీస్తు పూర్వం 18 వందల ఏళ్ళనాటి అతి పురాతన వేణుగోపాలస్వామి దేవస్థానం ఉంది. అయితే ఈ దేవస్థానానికి మరమ్మతులు చేయాలని ఇటీవల సమస్యను గ్రామస్థులు ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వరరెడ్డి దృష్టికి తీసుకవచ్చారు. దీంతో ఎమ్మెల్యే ఆల సూచన మేరకు దేవస్థానం మరమ్మతుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించడానికి పురావస్తుశాఖ సహాయసంచాలకులు డి.బుజ్జి,మ్యూజియం ఇంచార్జి నగేశ్‌లు బస్వాయపల్లి గ్రామానికి వచ్చి అట్టి గుడిని పరిశీలించారు. ఈ సందర్భంగా గుడి విశిష్ఠతను వారు గ్రామస్థులను అడిగి తెలుసుకొన్నారు. అలాగే గుడికి సంబందించిన పూర్తి వివరాలు వారు తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఖదీర్ పాష,సర్పంచ్ సుజాత,ఉపసర్పంచ్ నాగేందర్,మత్స్య శాఖ అధ్యక్షుడు దయ్యాల అంజనేయులు,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



గుడివద్ద గ్రామస్థులతో పురావస్తుశాఖ అధికారులు

## కంటి వెలుగు అద్భుత కార్యక్రమం..

**పదవ బెటాలియన్ కమాండెంట్ రాంప్రకాష్**

**ఇటిక్యాల, మార్చి 01 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకం అద్భుతంగా ఉందని ఈ పథకం పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని పదవ బెటాలియన్ కమాండ్ నుండి రాంప్రకాష్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పదవ బెటాలియన్‌లో పోలీస్ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు, ఎర్రవల్లి గ్రామ ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమాన్ని కమాండెంట్ రాంప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. అదేవిధంగా కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అందులో అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా అసిస్టెంట్ కమాండెంట్ సాంబశివరావు, బెటాలియన్ ఆరోగ్య కేంద్రం డా. రవిశంకర్, రిజర్వు ఇన్స్‌పెక్టర్‌లు రాజారావు, రాజేష్, రమేష్‌బాబు, శ్రీధర్,కంటి వెలుగు డా. నవీన్‌కుమార్, ఆప్తాలమిస్టు టెక్నిషియన్ మంజుల, అశోక్,ఎఎన్‌లు నర్మదా, పరిమళ, ఆశ కార్యకర్తలు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎర్రవల్లి పదవ బెటాలియన్‌లో కంటి వెలుగు పరీక్షలు

## లక్ష 25 వేల ఎల్‌ఓసి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే



**కెటిదొడ్డి, మార్చి 01 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని యర్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన హరిజన మహదేవ్ తండ్రి ఎర్రయ్యకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 1 లక్ష 25 వేల ఎల్‌ఓసి లెటర్‌ను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్, తిక్కన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హోళీ సంబురాలకు రూ.20వేలు అందజేత...



**వెల్దండ, మార్చి 01 ప్రభాతవార్త:** గిరిజన తండాల్లో హోళీ సంబురాల ఉత్సవాలకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వావిళ్ల సంజీవ్‌కుమార్‌యాదవ్ రూ.20వేలను బుధవారం గిరిజనులకు అందించారు. ఈ సందర్భంగా సంజీవ్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొని, సాంస్కృతి, సంప్రదాయల ప్రకారంగా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. అదే విధంగా ఎంపీటీసీ చిట్టి కాదూరాం రూ.5వేల ఆర్థిక సహయం అందించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి అలీ, రవినాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం




**గద్వాల ప్రతినిధి, మార్చి 01 ప్రభాతవార్త :** ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ గద్వాలలో చేరమని ఆ కళాశాల అధ్యాపక బృందం బాలుర ఉన్నత పాఠశాలలో తమ కళాశాల గురించి పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత ప్రవేశము ఉచిత పాఠ్య గ్రంథాలు, మినరల్ వాటర్ బస్‌పాస్ సౌకర్యము స్కాలర్‌షిప్ సౌకర్యం, విద్యార్థులకు అన్ని గ్రూపులలో చేయడానికి అవకాశం ఉంటుందని వృత్తి విద్యా కోర్సులు, ఎంఎల్‌టి ఎంపిహెచ్‌డబ్ల్యు కోర్సులు కూడా ఉన్నాయని వీటన్నింటిని మీరు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం పదవ తరగతి విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో బి. పవన్‌కుమార్, ఖలీముల్లా, జి. శేఖర్, ఎస్. నరసింహులు, ఎన్. కృష్ణ, ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.

## విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి

**జిల్లా పరిషత్ డిప్యూటి సీఈఓ ముసాయిదాబేగం**



ఎర్రవల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకుంటున్న సీఈఓ

**ఇటిక్యాల, మార్చి 01 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్‌వాడి కేంద్రాల్లో చదువుకుంటున్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే వేసవికాలం కావడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ముసాయిదాబేగం అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలను అందులోనే కొనసాగుతున్న అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో ఆమె ముచ్చటించారు. విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని అలాగే నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థుల సామర్థ్యాలపై స్వయంగా సీఈఓ పరిశీలించారు. కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు, అంగన్‌వాడి టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేసిన..

# బీఆర్ఎస్‌ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

**●శాసనమండలి మాజీ సభ్యులు ఎస్.రామచంద్రరావు**

**వనపర్తి టౌన్,మార్చి 1 ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల సమస్యలను నిర్లక్ష్యం చేసి విద్యా వ్యవస్తను నిర్వీర్యం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి ఏవీఎన్ రెడ్డికి మద్దతుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు డా.ఎ.రాజవర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శాసనమండలి మాజీ సభ్యులు ఎస్.రామచందర్ రావు మాట్లాడుతూఉపాధ్యాయ బదిలీలపై రాష్ట్ర ప్రభుత్వ జీఓ 317కు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్త ఉపాధ్యాయుల ఆందోళనకు మద్దతుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సూచన మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ పార్టీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేయడం జరిగిందని స్వయంగా బండి సంజయ్ కరీంనగర్ లో మౌన దీక్షలో కూర్చుంటే అరెస్టు చేసి జైలులో పెట్టారని పేర్కొన్నారు. గతంలో పీఆర్టీయు నుంచి గెలిచిన అభ్యర్థి ప్రభుత్వానికి మద్దతుగా ఉన్నాడు కానీ ఏ ఒక్క రోజు కూడా ఉపాధ్యాయుల సమస్యలపై సభ లోపల గాని వెలుపల గాని మాట్లాడలేదని మరొకమారు పీఆర్టీయు అభ్యర్థిని గెలిపిస్తేనే ఉపాధ్యాయులు నష్టపోతారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వామపక్షాల అభ్యర్థి ఉన్నా ఏ రోజు కూడా టీచర్ల సమస్యలపై గళం వినిపించలేదని ప్రస్తుతం వామపక్షాలు గెలిచిన మితపక్షంగా ఉన్న బీఆర్ఎస్ కు లాభం చేకూరుతుంది కానీ ఉపాధ్యాయులు నష్టపోతారని తెలిపారు. గతంలో బీజేపీ ఎమ్మెల్సీగా ఉన్న ఎస్.రామచంద్రరావు మండలి లోపల టీచర్ల సమస్యలపై అనేకమార్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడని వారి సమస్యలను వివరిస్తూ ఒక బుక్కును కూడా మండలిలో విడుదల చేయడం జరిగిందని శాసనసభలో జాతీయ వాదాన్ని వినిపించే వాదాన్ని వినిపించే బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్నారని కానీ శాసనమండలిలో ప్రస్తుతం ఒక సభ్యుడు కూడా లేకపోవడంతో జాతీయవాదానికి తీవ్ర ముప్పు పొంచి ఉందని తెలిపారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ 3జిల్లాల పరిధిలో 30వేల ఓట్లతో 43 అసెంబ్లీ, ఆరు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విస్తరించి ఉన్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి గెలవడం బీజేపీ కి చాలా కీలకమని అన్నారు. వనపర్తి జిల్లాలో 1355 ఓటర్లకు గను బీజేపీ పార్టీ 25 ఓట్లకు ఒకరిని పచ్చీసు ప్రబారీగా నియమించిందని, ప్రతి 250 ఓటర్లకు ఒక ఇంచార్జీ ఉన్నారని ప్రతి ఒక్క పచ్చీస్ ప్రభారీ కూడా ప్రతి ఒక్క ఉపాధ్యా ఓటరును వారి ఇంటి దగ్గర 5సార్లు



సమావేశంలో మాట్లాడుతున్న శాసనమండలి మాజీ సభ్యులు ఎస్.రామచంద్రరావు

కలుసుకొని టీచర్ల సమస్యలపై బీజేపీ ఇస్తున్న మద్దతు ప్రస్తుతం మండలిలో బీజేపీ ఎమ్మెల్సీ గెలవాల్సిన ఆవశ్యకత, ఉపాధ్యాయులకు కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వివరించి బీజేపీ బలపరిచిన అభ్యర్థి ఏవీఎన్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా ఒప్పించాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా ఇంచార్జీ బోసుపల్లి ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సబ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, బికృష్ణ, ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ జింకల కృష్ణయ్య, సెన్సార్ బోర్డు మెంబర్ బండారు కుమార స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శులు డి.నారాయణ, ఎ.రామన్‌గౌడ్, కె.మాధవ రెడ్డి, పార్లమెంట్ సంస్థాగత కార్యదర్శి కేతూరి బుడ్డన్న, జిల్లా ఉపాధ్యాయులు సుమిత్రమ్మ, సీతారాములు, విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, కార్యదర్శి చిత్తారి ప్రబాకర్, బి.పరుశురాం, పద్మమ్మ, కోశాధికారి బాశెట్టి శ్రీను, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ అడ్వకేట్ విజయభాస్కర్, మోర్చాల జిల్లా అధ్యక్షులు ఆగుపోగుకుమార్, అనుజ్ఞారెడ్డి, ఎండి కరీం, పట్టణ అధ్యక్షులు బోయేళ్లరామ్మోహన్, ప్రదాన కార్యదర్శులు సూగూరు రాములు, రాయన్న, విజయ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలను వివరిస్తున్న సిఐ

**నారాయణపేట ప్రతినిధి,మార్చి1 ప్రభాతవార్త:** జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నేషనల్ హైవే 167పై రోడ్డు ప్రమాదాల నివారణకు సిఐ సీతయ్య, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో బుధవారం మక్తల్ హైవేపై నారాయణపేట ఎక్స్ రోడ్డులో గల రహదారిని పరిశీలించడం జరిగింది. వివిధ గ్రామాల నుండి హైవేకి కలిసే రోడ్డు మార్గాలకు స్పీడ్ బ్రేకర్ వేయాలని, స్పీడ్ బ్రేకర్ల దగ్గర వైట్ పెయింట్ వేసి, ఇండకేషన్ గుర్తులు వేయించాలని సూచించారు. గ్రామాల నుండి వాహనాలు హైవే రోడ్డుపైకి వేగంగా రాకుండా వాహనాలను గుర్తించే విధంగా స్పీడ్ బ్రేకర్లు, ఇండికేషన్ గుర్తులు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా నేషనల్ హైవే 167 పై వివిధ గ్రామాల నుండి హైవే రోడ్డుకు వచ్చే రోడ్డు మార్గాలపై స్పీడ్ బ్రేకర్స్, వైట్ పెయింట్ ఇండికేషన్ గుర్తులు వేయించడం జరుగుతుందని వాహనదారులు గమనించి తమ వాహనాలను జాగ్రత్తగా నడపాలని సురక్షితంగా తమఇంటికిటచేరాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు గురించి వాహనదారులు రాష్ డ్రైవింగ్ చేయరాదని, మద్యపానం సేవించి వాహనాలు నడపరాదని, రాంగ్ రూట్లో వాహనాలు నడపొద్దని, హెల్మెట్ సీట్ బెల్టు విధిగా ధరించాలని వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నిబంధన తప్పకుండా పాటించాలని సిఐ సీతయ్య తెలిపారు.

## ఇసుక కొరత తీర్చాలి



ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

**అమరచింత,మార్చి1 ప్రభాతవార్త:** మున్సిపాలిటీ ఇతర గ్రామీణ ప్రాంతాలలో ఇసుక కొరతను అరికట్టాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అమరచింత తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా సహకార కార్యదర్శి బి.వెంకటేష్, వ్యవసాయ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అజయ్ మాటాల్లడుతూ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే తక్కువ ధరకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇసుకను వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజల ఇళ్ల నిర్మాణానికి అవసరమయ్యే విధంగా చూడాలని కోరారు. షాండూ ద్వారా ప్రభుత్వం సరఫరా చేసినప్పటికీ ధర పెద్దఎత్తున ఉండడంతో ప్రజలు ఆసక్తి చూపడంలేదని నాణ్యతతో కూడిన ఇసుకను ప్రజలకు తక్కువ ధరకే ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. వేసవికాలంలో వ్యవసాయ పనులు తగినంతగా దొరకనందున రైతులకు వ్యవసాయ పనులు లేనందున ఎద్దుల బండ్ల ద్వారా ఇసుకను ఇళ్ల నిర్మాణాలకు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు చంటి, వెంకటేష్, శేఖర్, రవి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డును పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్

**గద్వాల ప్రతినిధి,మార్చి1 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా గోనుపాడు దగ్గర ఉన్న డంపింగ్ యార్డులో ఉన్న వ్యర్థ పదార్థాలు చెత్త చెదారాన్ని మున్సిపల్ ఛైర్మన్ బిఎస్ కేశవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల్లో చాలావరకు చైతన్యం వచ్చినందున తడి,పొడి చెత్తను వేర్వేరుగానే ఇస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్ కేశవ్ వ్యర్థ పదార్థాలను పరిశీలించారు. అతి త్వరలోనే ఐటిసి కంపెనీ ద్వారా అగ్రిమెంట్ చేసుకుని ప్రాసెసింగ్ అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఛైర్మన్ కేశవ్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నర్సింహ, రంజిత్, జనార్ధన్‌రెడ్డి, రిజ్వాన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి

**అడ్డాకుల,మార్చి 1 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కాటవరం గ్రామానికి చెందిన ఎరుకలి శోభన్(30) ద్విచక్ర వాహనం పై వెళ్తుండగా అదుపుతప్పి నేషనల్ హైవే 44,కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామం వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. ఎరుకలా శోభన్ అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారు.



మృతుడు ఎరుకలి శోభన్

## గ్యాస్ ధరల పెంపుతో గృహిణుల కంటనీరు

**వనపర్తి టౌన్,మార్చి 1 ప్రభాతవార్త:** వంట గ్యాస్ ధరల పెంపు పేద గృహిణులకు కంటనీరు తెప్పిస్తుందని పెంచిన రూ.50 తగ్గించాలని భారత జాతీయ సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ డిమాండ్ చేశారు. బుధవారం వనపర్తిలో విలేకరులతో మాట్లాడారు. ఇప్పటికే వనపర్తిలో సిలిండర్ ధర రూ.1160కి ఇస్తున్నారని పెంపుతో రూ.1210కి పెరగనుందని అన్నారు. కట్టెల పొయ్యిపై వంట చేస్తే పొగకు మహిళలకు కన్నీరు వస్తుందని వంట గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారని ఇప్పుడు అడ్డుగోలుగా ధర పెంపుతో కన్నీరు వస్తుందని విమర్శించారు. పేదలకు కేంద్ర రూ.50 పెంపు కొత్త సంవత్సరం కానుకని దుయ్య బట్టారు. కార్పోరేట్ శక్తులపై ఉన్నప్రేమ మహిళలపై లేదని ఆరోపించారు. మహిళలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.



భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పి.కళావతమ్మ

### జిల్లాలో బెల్లం పేరుతో మాఫియాగా ఏర్పడి బెల్లం విక్రయాలు

**మొదటిపేజీ తరువాయి ...** వనపర్తి ఎక్సైజ్ సీఐ సుభాష్ చందర్‌రావుకు వినతిపత్రం అందజేశారు. వనపర్తిలో సాధారణ రోజుల నుండి పంగడ వరకు రూ.45 నుండి రూ.50 వరకు బెల్లం అమ్మాలని ఆయన కోరారు. దళారుల మాట విని సారా తయారు చేసే వారికి బెల్లం అమ్ముతున్నట్లు కారణం చూపి కిరాణం దుకాణాల్లో అమ్మాల్సిన బెల్లం వర్తక సంఘం కార్యాలయంలో అమ్మాలని ఏ చట్టంలో ఉంది, కేసీఆర్, కేటీఆర్, జిల్లా కలెక్టర్ అనుమతి ఇచ్చారా అని ఆయన ప్రశ్నించారు. వనపర్తిలో అధికారులు, దళారుల ఆటలు సాగవని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని దళారులు అధికారులపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, పొట్టినేని గోపాలకృష్ణ నాయుడు, సుధాకర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మిల్క్ బాలు, సాయి పాల్గొన్నారు.

## బంజార భవన్ కోసం నిధులు మంజూరు చేయాలని మంత్రికి వినతి



మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో బంజార్ భవన్ మంజూరు చేయాలని కోరుతూ బుధవారం హైదరాబాద్‌లోని మంత్రి సత్యవతి రాథోడ్ నివాసంలో గ్రామ సర్పంచ్ అంజి నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజినాయక్ మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామానికి బంజార్ భవన్ చేయాలని మంత్రిని కోరామని, దానికి మంత్రి సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో శ్రీనునాయక్, సురేష్, సురేందర్, భుజంగం, నరేష్‌నాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎంపీపీ జయప్రకాష్

**వెల్దండ, మార్చి 1 ప్రభాతవార్త:** బొల్లంపల్లి గ్రామ పంచాయతీలోని అంకమోనికుంట గ్రామానికి చెందిన ముకురాల రామకృష్ణ అనే యువకుడు తన వ్యవసాయ పొలంలో బుధవారం ఊరి వేసుకొని మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ జయప్రకాష్ పరామర్శించి మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానన్నారు.

## ఎంపీడీఓగా శ్రీనివాసులు



**వెల్దండ, మార్చి1 ప్రభాతవార్త:** వెల్దండ మండల ఎంపీడీఓగా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి వెల్దండ మండల ఎంపీడీఓగా బదిలీపై వచ్చారు. వెల్దండ మండలంలో ఎంపీడీఓగా పనిచేసిన వెంకటేశ్వర్‌రావు వేరే జిల్లాకు బదిలీ కావడంతో సూపరిం టెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న మోహన్‌లాల్ ఇన్‌చార్జి ఎంపీడీఓగా గత కొన్ని నెలలుగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యాలయ అధికారులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## అంతర్గత సీసీ రోడ్లు ప్రారంభం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ రామకృష్ణ

**వెల్దండ, మార్చి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని కంటోనిపల్లి గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు పనులను బుధవారం గ్రామ సర్పంచ్ పెద్ది రామకృష్ణ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. గ్రామాభివృద్ధికై ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేందర్, పంచాయతీ కార్యదర్శి ఫయాజ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**అడ్డాకుల,మార్చి 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కందూరు గ్రామంలో గ్రామ పంచాయితీ వార్డు సభ్యులు జంగం మన్నెమ్మ భర్త జంగం మైబు అనారోగ్యంతో చని పోయారు. విషయం తెలుసుకున్న జడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. అదే విధంగా గ్రామ సర్పంచ్ శ్రీకాంత్ రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు టి.శ్రీనివాస్‌రెడ్డి, కందూరు రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మెన్ రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్య క్షులు శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు బోయలక్ష్మయ్య, నాయకులు కారెడ్డి దేవేందర్‌రెడ్డి, నక్క రమేష్, పాల్గొన్నారు.



## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

**శ్రీరంగాపురం,మార్చి 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తాటిపాముల పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధన కొనసాగించారు. మండల విద్యాధికారిగా బి.మౌనిక, ప్రధానోపాధ్యాయులు జి.పూజిత,లు వ్యవహరించారు. మొత్తం 24మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చక్కని బోధనోపకరనాలు స్వయం అభ్యసన సామాగ్రితో ఆకర్షణీయ బోధన కొనసాగించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులుగా తమ అనుభవాలను విద్యార్థులు పంచుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేల పాఠశాల ప్రాంతమంతా కొత్త వన్నెలు సంతరించుకొని పాఠశాల ప్రాంగణమంతా కళకళలాడింది. నిత్యం విద్యా బోధనతో ఉపాధ్యాయులు, పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు నేడు విద్యార్థులకు విద్యను బోధించడంతో ఆనందించారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సంబంధిత అంశాలపై విద్యా బోధన తోటి విద్యార్థులకు బోదిస్తూ ఆనందించారు. ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య మాట్లాడుతూ విద్య అనేది ప్రతి మనిషికి ఒక గొప్ప ఆయుధం దాన్ని మనం ఎలా మలచుకుంటే అలా మనల్ని మన జీవితాన్ని తయారు చేస్తుందని అన్నారు. విద్య యొక్క గొప్పతనం గురించి ఎంత చెప్పినా తక్కువే అని అన్నారు. ప్రతి విద్యార్థి దేశానికి రాష్ట్రానికి పుట్టి పెరిగిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. చదువులో రాణించాలంటే కృషి తో పట్టుదలగా చదవాలని అన్నారు. విద్యార్థులు నిత్యం వారి మెదడుకు పదును పెడుతూ కదులుతున్న విజ్ఞాన భాండాగారాలు తయారు



స్వయం పరిపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

కావాలని అన్నారు. ఉపాధ్యాయులు వసంతపురం రాజు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు అనే నానుడి నిజం ఇదే పిల్లలు రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులుగా,డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, కలెక్టర్లుగా తయారు చేసి నవ సమాజ నిర్మాణానికి వారిని పంపే గురుతర బాద్యత ఒక ఉపాధ్యాయునిపై ఉంటుందని అన్నారు. అలాంటి వత్తిలో ఉన్నందుకు గర్వపడుతున్నామని అన్నారు. ప్రపంచంలో చూసినట్లు అయితే నిత్యం ఎక్కడో ఒక దగ్గర మోసం జరుగుతూనే ఉంటుంది మోసం చేయనిది ఒక విద్య మాత్రమే అని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, రేణుక, మాధవిలత, రాజు, రవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**వనపర్తి టౌన్,మార్చి 1 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయం ముందు సమ్మె చేయడం జరిగింది. అనంతరం ర్యాలీగా వెళ్లి సీడీపీఓ కార్యాలయం ముందు ధర్నా చేసి సూపర్‌వైజర్ హాజిరా కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీఐటీయు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, యూనియన్ జిల్లా కార్యదర్శి బి.నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు బి.కవిత, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జి.జ్యోతి, కార్యదర్శి సుమతి తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీ లకు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ లకు గ్రాట్యుటీ చెల్లించాలని, చివరి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. 2018 అక్టోబర్ లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు టీచర్లకు రూ.1500, హెల్పర్స్ కు రూ.1250 రాష్ట్ర ప్రభుత్వం ఏరియస్ తో సమా వెంటనే చెల్లించాలని కోరారు. ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని,అ ంగన్వాడీలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, అంగన్వాడీలకు ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ పనితో పని భారం పెరిగిందని ఎన్.హెచ్.టి.ఎస్ యాప్‌ను రద్దు చేయాలని మట్టి ఖర్చులకు రూ.50వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 20 డిమాండ్ ల



సీడీపీఓ సూపర్‌వైజర్ హాజీరా కి వినతిపత్రం అందిస్తున్న అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్

సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా మార్చి1,2,3 తేదీల్లో సమ్మె జరుగుతుందని ఈ సమ్మెను మొదటి రోజు విజయవంతం చేసిన అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు మినీ వర్కర్లకు సీఐటీయు జిల్లా కమిటీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు టీచర్లు హెల్పర్లు మినీ వర్కర్లు, సెంటర్లు బందు చేసి సమ్మెలో పాల్గొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వనపర్తి ప్రాజెక్టు నాయకులు అరుణ, దేవకమ్మ, విజయ, ఊర్మిళ, ఇందిరా, సునందచ భాగ్యలక్ష్మి, డి.లక్ష్మి, సీఐటీయుజిల్లా కమిటీసభ్యులు నందిమల్ల రాములు పాల్గొన్నారు.

## సేవల ద్వారానే వైద్యులకు గుర్తింపు

- ● 3న ప్రజా వైద్యశాలలో మెగా ఉచిత వైద్య శిబిరం
- ● చికిత్సలతో పాటు శస్త్ర చికిత్సలు ఉచితం
- ● ప్రజావైద్యశాల నిర్వహకులు డా.శారదమురళీధర్

**వనపర్తి టౌన్,మార్చి 1 ప్రభాతవార్త:** సేవల ద్వారానే వైద్యులకు మంచి గుర్తింపు దక్కుతుందని ప్రజా వైద్యశాల నిర్వహకులు డా.శారద మురళీధర్ అన్నారు. శుక్రవారం ప్రజావైద్యశాలలో నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పురస్కరించుకోని బుధవారం విలేకరుతో మాట్లాడారు. నాడు కట్టు బట్టలతో వచ్చి వనపర్తిలో అందరి సహకారంతో ప్రజా వైద్యశాలను నెలకొల్పి తక్కువ ఫీజుతో పేదలకు వైద్య సేవలు అందించి రేపటితో 35 సంవత్సరాలు పూరినత చేసుకున్న శుభ సందర్భంగా వారు ప్రజా వైద్యశాలలో ప్రముఖ వైద్య నిపుణుల చేత ఉచిత వైద్య విబిరం ఏర్పాటు చేస్తున్నాట్లు తెలిపారు. 35 సంవత్సరాల సుదీర్ఘ జర్నీలో 80 వేలకు పైగా ప్రసవాలు చేసినట్లు వారు పేర్కొన్నారు. వైద్య సేవల్లో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నామని అయినప్పటికీ ఇక్కడి ప్రాంత ప్రజలు చాలా మంచివారని గుర్తు చేశారు.అందరి సహకారంతోనే తాము త్వరలోనే మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయబోతున్నట్లు వారు తెలిపారు. వైద్య శాస్త్రంలో డిగ్రీల కంటే నైపుణ్యం గొప్పదని మెదడుకు పదును పెడుతూ వైద్యంలో నైపుణ్యం ప్రదర్శించాలని సూచించారు. తమకు గురువులుగా భావించే డా.బ్రహ్మారెడ్డి స్ఫూర్తితో వైద్యశాస్త్రంలో నేటికి ముందుకు వెళ్తున్నామని గుర్తు చేశారు. రేపు నిర్వహించే ఉచిత వైద్య శిబిరంలో తాము కరపత్రంలో పేర్కొన్న వాటికి చికిత్సలతో పాటు శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ప్రత్యూష, డా.హరికృష్ణలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజావైద్యశాల నిర్వాహకులు డా.శారద మురళీధర్

## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం

**వెల్దండ, మార్చి 1 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. వెల్దండ మండల పరిధిలోని కంటోనిపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి హత్ సే హత్ జోడో యాత్రను వంశీచంద్‌రెడ్డి ప్రారంభించి ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నాయకులు పూర్తిగా విస్మరిస్తున్నారని, నిత్యావసర ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మంచి పాలన అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమన్నారు. అదే విధంగా పెద్దాపూర్ గ్రామానికి చెందిన ధ్యాప వెంకట్‌రెడ్డి, బెల్లె హరీష్‌లను వంశీచంద్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బెల్లె హరీష్‌కు రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి, శేఖర్, మోతిలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, లక్ష్మణస్వామి, మట్ట వెంకటయ్యగౌడ్, మధుసూదన్‌రెడ్డి రషీద్, కొండలుయాదవ్, రమేష్, భరత్‌గౌడ్, బాలస్వామితో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



హత్ సే హత్ జోడో కార్యక్రమంలో చల్లా వంశీచంద్‌రెడ్డి

# బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు త్వరలోనే తగిన గుణపాఠం చెప్పాలి

● కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి టౌన్,మార్చి 1 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ ఏఐసీసీ కార్యదర్శి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ డా.జి.చిన్నారెడ్డి పిలుపు మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో నిరస కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ హాజరయ్యారు. మంగళవారం జరిగిన రాష్ట్ర పీసీసీఅధ్యక్షులు రేవంత్ రెడ్డి పాదయాత్రలో రేవంత్ రెడ్డి మీద టమాట, కోడిగుడ్లుతో బీఆర్ఎస్ పార్టీ గూండాల దాడి చేసినందుకు కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పాదయాత్ర ఆపడం బీఆర్ఎస్ పార్టీ వల్ల కాదు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి బలం పెరుగుతుండడంతో బీఆర్ఎస్ నాయకులు అడుగడుగునా రేవంత్ రెడ్డి పాదయాత్రను అడ్డుకుంటున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు మోసాలకు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ బీఆర్ఎస్ పార్టీ ప్రజలను మోసం చేస్తూమొదటగా దళితుని సీఎం చేస్తానని రైతులకు రుణమాఫీ చేస్తానని నిరుద్యోగలకు నిరుద్యోగ వృద్ధి ఇస్తానని మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు తొందరలోనే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తాం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని, ధరణి పోర్టల్ రద్దు చేస్తాం అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామని కౌలు రైతులకు ఎకరాకి రూ.12వేలు ఇస్తామని, పోడు రైతులకు పట్టాలిస్తామని ఎకరానికి రూ.15వేల పెట్టుబడి సాయం చేస్తామని అన్నారు. కావున రేవంత్ రెడ్డి పాదయాత్ర ఆపడానికి ఎన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపు ఎన్ని ఇబ్బందులు పెట్టినా, కాంగ్రెస్ నాయకులపై, కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన తెలంగాణ ప్రజలకు న్యాయం జరిగే వరకు రేవంత్ రెడ్డి హత్ సే హత్ పాదయాత్ర గడపగడపకు పాదయాత్ర చేసుకుంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కదిరే రాములు, సర్పంచ్ నారాయణ, పెద్దమందడి మండల అధ్యక్షులు పెంటన్న యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి బాబా, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, చిన్నంబావి మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్, నాగరాజు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, గౌనికాడి తిరుపతయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, గంధం లక్ష్మయ్య, ఎల్లయ్య, దిలీప్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు చరణ్. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ పాల్గొన్నారు.



కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## బోరుబావులు తవ్వటానికి సంబంధించిన తగు రేట్లు నిర్ణయం జరగాలి

● గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వచౌహాన్



అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**గద్వాల ప్రతినిధి,మార్చి 1 ప్రభాతవార్త :** జిల్లాలో బోరు బావుల తవ్వకానికి సంబంధించ తగు రేట్ల నిర్ణయం జరగాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సంబంధిత అధికారులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో సమావేశ హాలులో ఇడి ఎస్సీ కార్పొరేషన్, భూగర్భ జల అధికారులతో సమీక్షించారు. ఇడి ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇచ్చేటటువంటి బోరు బావుల త్రవ్వకానికి సరైన రేట్ల నిర్ణయం జరగాలని, ఫ్లషింగ్ బోరు, డ్రిల్లింగ్ డెప్త్, దీపనింగ్ బోర్‌వెల్స్ కోసం సరైన రేట్లను నిర్ణయించేందుకు తగు ప్రొసీడింగ్స్ తయారు చేయాలని అధికారును ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ రాములు, భూగర్భ జల అధికార మోహన్, ఇడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి రమేష్ బాబు,డిఆర్‌డిఎ ఉమాదేవి,భీమేశ్వర్‌రావు,పరిశ్రమల శాఖ అధికారి యాదగిరి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులైన విద్యార్థులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం

**వెల్దండ, మార్చి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండలం గొల్లోనిపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన గావించారు. ఈ సందర్భంగా పాఠశాల గదుల్లో తమ తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలను బోధించారు. హెచ్ఎం రాకేష్, ఎంఈఓగా వివేక్, ఉపాధ్యాయులుగా సుష్మిత, వంశీ,రోజా, సాయి,గణేష్, సందీప్, కళ్యాణ్‌లు వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులురవి నాయక్, ఉపాధ్యాయురాలు పావనిలు మాట్లాడారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## మేకలకు, గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ



గొర్రెలకు నట్టల నివారణ మందులు వేస్తున్న దృశ్యం

**వెల్దండ, మార్చి 1 ప్రభాతవార్త:** వెల్దండ మండల పరిధిలోని అజిలాపూర్, భైరాపూర్, లాలుతాండ, కుందారంతాండల్లో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి పశువైద్యాధికారి శ్యాంసుందర్ నట్టల నివారణ మందులను అందించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్యాంసుందర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుంగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటేష్, కవిత సరేందర్, ఎంపీటీసీ కేశమోని లక్ష్మమ్మ వెంకటేష్, పశువైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, నర్సింహ్మా, ఫనీందర్, శ్రీనివాసులు, తిరుపతయ్య, మొగులయ్య, సాయిబాబు, బాలు, సాయి విజయ్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఫ్యాన్స్ వితరణ



**కల్వకుర్తి, మార్చి 1 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలంలోని పంజుగుల గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు ఫ్యాన్స్ లేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్ బుధవారం ఫ్యాన్స్‌ను గ్రామ సర్పంచ్ అంజియాదవ్‌తో కలిసి ఆరోగ్య కేంద్రం డాక్టర్ భాగ్యలక్ష్మి, ఎఎన్ఎం సుజాతలకు అందించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ గ్రామంలో విద్య కోసం, వైద్యం కోసం, ఉపాధి కోసం, గ్రామాభివృద్ధి పట్ల తాను ఎప్పుడు చిత్తశుద్ధితో ముందుకు వచ్చి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు అరుణ,యాదమ్మ, మహిళా సమాఖ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

**తెల్కపల్లి,మార్చి 1 ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరికి అప్రమత్తత అవసరమని ఎస్సై వి. ప్రదీప్‌కుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ జాగ్రుకుతా కార్యక్రమంలో భాగంగా తెల్కపల్లి మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలపట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్సనల్ లోన్స్ ఇస్తామని ఆన్‌లైన్‌లో వచ్చే మెసేజ్‌లకు ఎవరు ప్రలోభపడరాదని వివిధ రకాల గిఫ్టులు మీకు వచ్చాయని మెసేజ్ ఓటిపి చెప్పండని అడిగినప్పుడు ఎవరు కూడా ఓటిపి చెప్పకూడదని సూచించారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే 100 కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆన్‌లైన్‌లో డబ్బులు వేయండని అడిగితే ఎవరు కూడా ఆకర్షణకు గురికాకూడదని అన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది ఆంజనేయులు, దశరథం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రీతి ఆత్మహత్య ప్రభుత్వ హత్య

- డ్రగ్స్ మత్తులో తెలంగాణ యువత
- మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 1 ప్రభాతవార్త:** డాక్టర్ ప్రీతి ఆత్మహత్య ఇది ముమ్మాటికి ప్రభుత్వ హత్య అని మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్, మద్యం మత్తులో ముంచి సీఎం కేసీఆర్ నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిదానాల ద్వారా రాష్ట్రాన్ని సాధించుకుంటే నేడు ఆత్మ బలిదానాలు కొనసాగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డిపై దాడికి పాల్పడటం అప్రజాస్వామికమన్నారు. వరుస డాక్టర్ల ఆత్మహత్యలు, దాడుల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలను పక్కకు వదిలి సొంత ఆస్తుల సంపాదనలో మునిగారని ఆయన ఆరోపించారు. ఈ మధ్య కాలంలో డ్రగ్స్ గంజాయి నియంత్రణ తగ్గడంతో విచ్చలవిడిగా యువత మత్తులో మునిగిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రం వచ్చాక ఆదాయ వనరుగా మద్యాన్ని ఎంచుకొని విచ్చలవిడిగా అమ్మకాలు కొనసాగిస్తున్నారని ఆయన విమర్శించారు. పక్షం రోజుల క్రితమే వైద్య రంగంలో జరుగుతున్న పరిపాలన విషయమై అధికారులను వివరణ కోరాలని ఆయన అన్నారు. సరైన పరిపాలన కొనసాగితే డాక్టర్ ప్రీతి ఆత్మహత్య జరిగేది కాదని ఆయన అన్నారు. రాష్ట్రం యావత్తు ప్రీతి మరణంపై ఆందోళన జరుగుతుంటే సీఎం ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. వైద్య రంగంలో డాక్టర్లను భర్తి చేయకపోవడం వల్లే ఈ పరిణామాలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. ముందు అధికార బీఆర్ఎస్ నాయకుల పనితీరుపై ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని ఆయన హెచ్చరించారు.సమావేశంలో సీనియర్ నాయకులు నాగం శశిధర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అర్థంరవి,నాయకులు నారాయణ గౌడ్, తిమ్మాజిపేట పాండు, శ్రీనివాసులు, ఎల్లయ్య, చంటి ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్ధన్‌రెడ్డి

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన



ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 1 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సిపల్ పరిధిలోని ఎండబెట్ల గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ నిర్వాహకులు, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వేద మంత్రోచ్చరణల మధ్య నిర్వహించిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వారిని ఆలయ కమిటీ నిర్వాహకులు,ఆలయ అర్చకులుశాలువాలతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అర్చకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఢిల్లీ అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే



**ఇటిక్యాల,మార్చి 1 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉదండాపురం గ్రామానికి చెందిన బి.ఆర్ఎస్ పార్టీ నాయకుడు తిరుమల్‌రెడ్డి నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం, అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామ్‌దేవ్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, నీలి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గుమ్మ గోవర్ధన్, ఎంపిటిసి తిరుపతిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ నడిపన్న, తిరుపతిరెడ్డి, దానం తదితరులు హాజరయ్యారు. అంతేకాక ఇటీవల కొండేరు గ్రామంలో పాల బుచ్చన్న సతీమణి మృతి చెందగా బుధవారం గ్రామంలో జరిగిన దశదినకర్మకు ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం, అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఇంఛార్జి మంద శ్రీనాథ్ హాజరయ్యారు.

## విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు

# మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదపడతాయి

● జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి

**లింగాల,మార్చి 1 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని అంబట్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు తాహెంపాష అధ్యక్షతన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్పంచ్ రవిశంకర్, సింగిల్‌విండో ఛైర్మన్ హనుమంత్‌రెడ్డి, వైస్ ఎంపిపి నారాయణగౌడ్, మండల విద్యా ధికారి చంద్రుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మేధస్సును గుర్తించి వారిని ఉత్తములుగా తీర్చిదిద్దేందుకు అంకితభావంతో కృషి చేయాలని, పాఠశాలలో ఉన్న విద్యార్థులు గొప్ప స్థాయికి రావాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, వారిలో సృజనాత్మకత పెరుగుతుందన్నారు. విద్యార్థుల్లో భయం పోయి వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులు చక్కని ప్రదర్శనలు చేయడంతో పలువురిని ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.మండలంలోని మొత్తం 15 పాఠశాలలు ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నాయని తెలిపారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో తయారు చేసిన పరికరాలను అందరికి చూయించి చక్కని రీతిలో ప్రదర్శించారు. విద్యార్థులు చక్కగా ప్రదర్శించిన పాఠశాలలకు ప్రథమ, ద్వితీయ జ్ఞాపికను అందజేశారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేశారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రజా ప్రతినిధులు కలిసి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లింగాల శేఖర్, ఎస్‌వికె ప్రాజెక్టు కో ఆర్డినేటర్ తిరుపాల్, ఉపసర్పంచ్ జనార్ధన్, మాధవులుగౌడ్, ఎస్‌వికె కో ఆర్డినేటర్ శ్రీనివాసులు, ఆర్గనైజర్ మన్సూర్,వాలంటీర్లుశ్రీవాణి, ఐశ్వర్య,సిఆర్‌పి విష్ణు పాల్గొన్నారు.



వైజ్ఞానిక ప్రదర్శనలో మాట్లాడుతున్న జిల్లా సైన్స్ అధికారి



## రైతులు యాసంగిలో సాగు చేసిన పంటలను నమోదు చేయాలి

**తెల్కపల్లి,మార్చి 1 ప్రభాతవార్త:** రైతులు యాసంగిలో సాగు చేసిన పంటలను వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా నమోదు చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో రైతులు సాగు చేసిన పంటలను ఏడి. సందీప్‌కుమార్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యాసంగిలో రైతులు వారి పొలంలో సాగు చేసిన పంటలు, రకం, సాగు చేసిన విస్తీర్ణాలను ఆయా గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటలను నమోదు చేస్తారని ఆ సమయంలో రైతులు పొలాలలో అందుబాటులో ఉండి, వారు సాగు చేసిన పంటలకు సంబంధించిన వివరాలను తెలపాలని కోరారు. పంటసాగు నమోదు చేసుకోవడం వల్ల రైతులు వారిపంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి పంట నష్టం జరిగినప్పుడు అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని రైతులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు భార్గవ్‌సాగర్ రైతులు పాల్గొన్నారు.

## శ్రీబసవాలింగేశ్వర దేవాలయ, ధ్వజస్థంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవములో పాల్గొన్న ఎమ్మెల్యే

**ధరూర్,మార్చి 1 ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో నూతన శ్రీ బస్వలింగేశ్వర ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవము కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరయ్యారు. గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు. శ్రీశ్రీశ్రీ బస్వలింగేశ్వర ధ్వజస్థంభం, బొడ్రాయి ప్రతిష్ట ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ బసవా లింగేశ్వరస్వామి ఆశీస్సులతో గ్రామంలోని ప్రజలందరికి అన్ని విధాలుగా రైతులకు అభివృద్ధి చెందాలి పాడిపరిశ్రమ పరంగా అన్ని రంగాలలో గ్రామం అభివృద్ధ చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబురామన్‌గౌడ్, వైస్ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఆలయ కమిటి ఛైర్మన్ వెంకట్రామారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ సర్పంచ్ ఫాతిమా బషీర్, ఎంపిటిసి తిపమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు భీంరెడ్డి, కురుమన్న, చారి, శ్యామ్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రచార వాహనాన్ని ప్రారంభించిన ఎస్పీ



ప్రచార వాహనాన్ని జెండాఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ

**గద్వాల ప్రతినిధి,మార్చి 1 ప్రభాతవార్త:** జిల్లాలో నేటినుండి సైబర్ క్రైమ్,ట్రాఫిక్ నియమాలు, ఇతర సామాజిక సమస్యలపై కళా బృందం ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సృజన తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో కళాబృందం ద్వారా అవగహన కల్పించే ప్రచార వాహనాన్ని జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయంలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ప్రజలు సైబర్ క్రైమ్స్‌కు, రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు ఆన్‌లైన్ వినియోగం, ట్రాఫిక్ నియమాలపై 10 మందితో కూడిన ప్రత్యేక పోలీస్ కళా బృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. షీ టీమ్, భరోసా కేంద్రాలు వేధింపులకు గురైన మహిళలకు అందిస్తున్న సేవల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఏదైనా సమస్య తలెత్తనప్పుడు డయల్100 వినియోగంపై,బాల్య వివాహాలు, మూఢనమ్మకాల వల్ల కలిగే నష్టాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ఆవశ్యకత గురించి, మాదక ద్రవ్యాలు వినియోగం వల్ల జరిగే ప్రాణనష్టం గురించి, సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకత గురించి, పోక్సో యాక్ట్ గురించి అవగాహన కల్పించడం జరుగు తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో నకిలీ విత్తనాలపై రైతులను చైతన్యపరచడం కూడా జరుగుతుందని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ ఇన్స్‌పెక్టర్ శివకుమార్, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, షీ టీం ఇంఛార్జి ఎస్సై రజిత, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆరోగ్య భద్రత

**కల్వకుర్తి, మార్చి 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు పెంద్పీట వేస్తుందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆరోగ్య భద్రతను అందిస్తుందని, ప్రభుత్వం సకాలంలో ఆర్థిక సహాయం అందించి ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతుందని ఆయన కొనియాడారు. చారకొండ మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన భాస్కర్‌కు మంజూరైన రూ.56వేలు, నరేష్‌కు మంజూరైన రూ.30వేలు, కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన రాముకు మంజూరైన రూ.22వేలు, వెల్దండ మండలానికి చెందిన రమేష్‌కు రూ.12వేలు, జహంగీర్‌బీకి మంజూరైన రూ.60వేలు, ఆమనగల్లు మండలం శెట్టిపల్లి గ్రామానికి చెందిన సి.హెచ్ రజితకు మంజూరైన రూ.36వేలు, ఎస్.రాములుకు మంజూరైన రూ.28వేలు,ఆర్.సత్తయ్యకు మంజూరైన రూ.2.50లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సర్కార్ పేదల ఆరోగ్య రక్షణకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్యశాలలను బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్ర రాజధానిలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసిన పేదలకు మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సకాలంలో ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఈ పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నామన్నారు. కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన రాజు, శ్రీనివాసులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్సీ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

**PUBLIC NOTICE**

That the GENERAL PUBLIC I hereby informed that **Smt. Juluru Bharathamma W/o. Late Juluru Krishnaiah,** R/o. H.No.12-65, Ram Nagar Colony, Nagar Kurnool Town and District-509209, T.S. That my client haveloss the Original RELEASE DEED vide Doc. **No. 1605/2022, dt: 10.03.2022** and Link Documents and I am travelling by the Nagarkurnool Bus Stop missing the above mentioned document. So, I request the General Public, to hand over the said original Link documentseither to me if anyone finds it, and I also warn in general that if anybody misuses the said Original document, they will be prosecuted/punished under the law of land, and I will not be held responsible for any transactions that are done by any miscreant and will not be binding on them.

**Party in person**
**Smt. Juluru Bharathamma**
Date: 01.03.2023